రూ.70 లక్షల ఆభరణాలు మాయం

బంజారాహిల్స్, ఏప్రిల్ 17 : వేసిన తాళం వేసినట్లే ఉంది.. కానీ, అల్మారాలో దాచిన సొత్తు మాయమైంది. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వ్యాపారి ఇంట్లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్‌లోని రోడ్ నం.62లో నివాసముండే డీవీఎస్ సోమరాజు వ్యాపారి. కుటుంబ సభ్యులతో కలిసి ఓ శుభకార్యానికి వెళ్లి వచ్చారు. ఆ సమయంలో పని వారు మాత్రమే ఇంట్లో ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల తన తల్లికి సంబంధించిన అల్మారా తెరిచి చూడగా.. సుమారు రూ. 70 లక్షల విలువజేసే బంగారు వజ్రాలతో కూడిన చంద్రహారం, గాజులు, బంగారు బిస్కెట్లు కనిపించలేదు. అల్మారాకు వేసిన తాళం వేసినట్లే ఉంది. అల్మారాలో రూ.40లక్షల విలువైన మరిన్ని ఆభరణాలను ముట్టుకోలేదు. తెలిసిన వారే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని భావించిన సోమరాజు.. తన ఇంట్లో పని చేస్తున్న వారిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రకటన

M/s. భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (T.A.No.154 of 1961) యొక్క సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, కో ఆపరేటివ్ సొసైటీల చట్టం మరియు రూల్స్‌కు సవరణల దృష్ట్యా, ఇప్పటిదాకా దాఖలు చేయనటువంటి సభ్యులు, సొసైటీ యొక్క ఓటరు జాబితా తయారు చేయుట కొరకు వివరాలు అనగా 1) సభ్యుని పేరు, తండ్రి పేరు మరియు చిరునామా 2) అడ్మిషన్ నంబరు 3) పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను ఫ్లాట్ నం.301, ప్లాట్ నం.28, ఎన్విరాన్ ఎస్టేట్స్, మోతినగర్, హైదరాబాద్-500018 వద్ద గల సొసైటీ కార్యాలయం నందు 31-05-2024లోగా దాఖలు చేయాలని ఇందుమూలంగా ఆదేశించడమైనది.

సం/- పర్సన్-ఇన్‌చార్జ్
కమిటీ ఆఫ్ ది BCHS Ltd.,
సెల్: 9396742418, 9866160987

గ్రేటర్ @ 40.5 డిగ్రీలు

నగరంలో తేలికపాటి జల్లులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): నగరం ఎండలతో మండిపోతోంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి దాటి నమోదవుతుండటంతో పగలు జనం బయటకు రావడానికి జంకుతున్నారు. రాత్రి సమయంలో ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40.5డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 28.3డిగ్రీలు, గాలిలో తేమ 32 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఉదయం నుంచి ఎండలతో మండిపోయిన నగర వాతావరణం సాయంత్రం ఒక్కసారిగా కొన్ని చోట్ల కురిసిన జల్లులతో కొంత చల్లబడింది. నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిసాయి. రాజేంద్రనగర్ సర్కిల్‌లో 3.5మి.మీ, నానక్‌రామ్‌గూడ, నార్సింగి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో 2.5మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ అధికారులు వెల్లడించారు.

షకీల్ ఆరోపణలు ఖండిస్తున్నాం : సీపీ

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : దర్యాప్తు చేస్తున్న అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వీడియో విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే ఎండీ షకీల్ వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన రహీల్ అమీర్ తప్పించుకుని దుబాయికి పారిపోయినట్లు తెలిసింది.

ఈ కేసు దర్యాప్తులో ఉండగా, 2022లో జూబ్లీహిల్స్ పీఎస్‌లో నమోదైన మరో రోడ్డు ప్రమాద ఘటన వెలుగులోకి వచ్చింది. ఇందులో కూడా వేగంగా కారు నడిపి రెండేండ్ల బాబు మృతికి రహీల్ అమీర్ కారణమైనట్లు తెలిసింది. అప్పటి దర్యాప్తు అధికారులు వాస్తవాలను మరుగుపరిచినట్లు వెల్లడైంది. ఈ విషయంపై కోర్టు అనుమతితో తదుపరి దర్యాప్తు చేస్తున్నాం. నిజాలు వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. దీన్ని ఈ క్రమంలో పంజాగుట్టకు సంబంధించిన కేసులో షకీల్ కొడుకు రహీల్ పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. ఇంతలో బుధవారం రహీల్ తండ్రి షకీల్ ఒక వీడియో విడుదల చేస్తూ దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులపై నిరాధారమైన వ్యాఖ్యలు చేసి ఊహజనితమైన ఆరోపణలతో కేసు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఆయన ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నామని కమిషనర్ తెలిపారు. కేసు పురోగతిలో ఉంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

ప్రభుత్వ బాలుర ప్రత్యేక సదనం నుంచి..
తప్పించుకున్న 8 మంది బాలనేరస్తులు

దుండిగల్/సైదాబాద్, ఏప్రిల్ 17: కుత్బుల్లాపూర్ పరిధిలోని బౌరంపేటలో ఉన్న ప్రభుత్వ బాలుర ప్రత్యేక సదనం(జువైనల్ హోం) నుంచి 8 మంది బాల నేరస్తులు తప్పించుకున్నారు. సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలను పోలీసులు, సదనం సూపరింటెండెంట్ డి.సంఘమేశ్వర్ తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రత్యేక సదనంలో 32 మంది బాలనేరస్తులు ఉన్నారు. వీరిలో మార్పు తెచ్చేందుకు పలు రకాల కోర్సుల్లో ప్రభుత్వమే శిక్షణ ఇస్తుంది. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 11.45 గంటల సమయంలో 8 మంది మైనర్లు అధికారుల దృష్టి మళ్లించి సదనం నుంచి పారిపోయారు. సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. దీంతో సదనం సూపరింటెండెంట్ సంఘమేశ్వర్ ఉన్నతాధికారులకు సమాచారమిచ్చి, బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశం, ఎస్ఐ నారాయణ సింగ్ తదితరులు బాలుర సదనాన్ని సందర్శించారు. బాల నేరస్తులు తప్పించుకున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బౌరంపేటలోని బాలుర ప్రత్యేక సదనం

గ్రిల్ తొలగించి పారిపోయారు...

8 మంది బాల నేరస్తులు కిటకీ గ్రిల్ తొలగించి తరగతి గది నుంచి బయటకు దూకి పరిగెత్తారు. అక్కడి నుంచి ఉల్లాస్ దాబా వైపు ఉన్న ప్రహరీ పైనుంచి దూకి, ఎవరికీ దొరకకుండా అధికారుల కండ్ల ముందే పారిపోయారు. సిబ్బంది నుంచి సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు ముందుగా తల్లిదండ్రుల వద్ద సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఒక్కరు కూడా తమ సొంత ఇండ్లకు రాలేదని నిర్ధారించుకున్న తర్వాతే.. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇద్దరు జువైనల్ హోం సూపర్‌వైజర్లు సస్పెండ్

గాజులరామారాం జువైనల్ స్పెషల్ హోం నుంచి 8 మంది బాలురు తప్పించుకొన్న ఘటనలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు హోం సూపర్‌వైజర్లను సస్పెండ్ చేసినట్లు జువైనల్ హోం శాఖ డిప్యూటీ డైరెక్టర్ మిర్జా రజాక్ అలీబేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. విచారణలో భాగంగా జువైనల్ హోంను సందర్శించి, పరారీకి గల కారణాలను క్షేత్రస్థాయిలో చిన్నారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఒకేసారి ఎనిమిది మంది చిన్నారుల పరారీపై ప్రాథమిక విచారణ చేపట్టామని, పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరుపుతున్నామని తెలిపారు. కాపలా సిబ్బంది (సూపర్‌వైజర్లు) నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగినట్లుగా ప్రాథమికంగా గుర్తించి, ఇద్దరు సూపర్‌వైజర్లను సస్పెండ్ చేయాలని హోం సూపరింటెండెంట్‌ను ఆదేశించామని తెలిపారు. బాలుర పరారీ ఘటనపై శాఖ పరమైన విచారణ జరుపుతున్నట్లు, ఘటనపై సమగ్ర విచారణ జరిపిన అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి, తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని జువైనల్ హోం సూపరింటెండెంట్‌ను ఆదేశించారని తెలిసింది. అదే విధంగా.. పరారైన వారిలో ఐదుగురు బాలురు మే నెలలో విడుదల కానున్నారు. పిల్లల పరారీకి గల కారణాలు, వారిని ఎవరైనా ప్రోత్సహించారా.! సిబ్బంది పాత్ర ఉందా.! అనే కోణంలో కూడా అధికారులు విశ్లేషిస్తున్నట్లు తెలిసింది.

విద్యార్థి ప్రశాంత్ మరణం ప్రభుత్వం చేసిన హత్యే.!

తుంగ బాలు

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 17: భువనగిరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి దళిత విద్యార్థి ప్రశాంత్ మరణించడం నిజంగా యావత్ తెలంగాణ ప్రజలు సిగ్గుపడాల్సిన విషయమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో గురుకుల పాఠశాల విద్యార్థులు వారానికి ఒక్కొక్కరుగా మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ఆత్మ హత్యలు, ఫుడ్ పాయిజనింగ్, పాము కాట్లు వంటివి కారణాలు చెబుతున్నప్పటికీ, ఇవి పూర్తిగా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వం దృష్టి పూర్తిగా ఓట్లు, సీట్లు, తిట్లు, పొత్తులు, ఎత్తులు, కేసులు, సూటు కేసులు, పార్టీ ఫిరాయింపులపైనే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించకపోవడమే విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి, ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఐఎస్ సదన్ చౌరస్తాలో చైన్ స్నాచింగ్

మాదన్నపేట, ఏప్రిల్ 17: నడుచుకుంటూ వెళ్తున్న ఓ యువతి మెడలో నుంచి దుండగుడు గొలుసు తెంచుకొని పారిపోయాడు. ఈ ఘటన ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంకటరామయ్య కథనం ప్రకారం.. సైదాబాద్ వినయ్‌నగర్ కాలనీలోని హాస్టల్‌లో ఉంటున్న ఓ యువతి మంగళవారం సాయంత్రం ఐఎస్ సదన్ చౌరస్తా మీదుగా నడుచుకుంటూ వెళ్తుండగా.. వెనుక నుంచి స్కూటీపై వచ్చిన దుండగుడు ఆమె మెడలో నుంచి తులం మూడు గ్రాముల బంగారు గొలుసు తెంచుకొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భూ వివాదంపై కలిస్తే.. దోపిడీ చేశారు

కన్నారావుపై బాధితుడి ఫిర్యాదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 17 : తన బంధువుతో ఉన్న భూ గొడవ పరిష్కరించమని ఓ వ్యక్తిని ఆశ్రయిస్తే.. మాయమాటలు చెప్పి మోసగించడమే కాకుండా దాడి చేసి, బంగారు ఆభరణాలను దోచుకున్నారంటూ ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. పంజాగుట్ట ద్వారకాపురిలో నివాసం ఉండే వి. విజయవర్ధన్‌రావు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తన బంధువుతో భూ వివాదం ఉండగా, కల్వకుంట్ల తేజేశ్వర్ రావు అలియాస్ కన్నారావును కలిసి తన బాధను చెప్పుకున్నాడు. తనకు నా అన్న వారు ఎవరూ లేరని, భూ వివాదం పరిష్కరించి తనకు దారి చూపాలని కోరాడు. దీంతో అంతా తాను చూసుకుంటానని, పెండ్లి కూడా చేసి ఓ ఇంటి వాడిని చేస్తానని నమ్మబలికాడు. బిందు మాధురి అనే యువతిని సైతం పరిచయం చేశాడు. అంతేకాకుండా.. తాను పనిచేస్తున్న కంపెనీలో రుణం తీసుకొని ఫ్లాట్ కొనుక్కోవాలని ఒత్తిడి చేశాడు. వారి ఒత్తిడి మేరకు రూ.20 లక్షలు కన్నారావుకు చెల్లించాడు. తీరా ఫ్లాట్ కాకుండా పెంట్ హౌజ్ చూపించాడు. తనకు పెంట్ హౌజ్ అవసరం లేదని, ఫ్లాట్ కావాలని, తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరాడు. దీంతో కన్నారావు విషయాన్ని దాట వేస్తూ వచ్చాడు. అంతటితో ఆగకుండా.. విజయ్‌వర్ధన్ ఒంటరి వాడని తెలుసుకొని, అతడి వద్ద ఉన్న డబ్బులు, నగలు కాజేయాలని ప్లాన్ చేశాడు. బిందు మాధురితో పాటు శ్యామ్ ప్రసాద్, సంతోష్ నడిపెల్లి, జి.తులసీ రామ్‌తో కలిసి విజయవర్ధన్‌ను ఓ గదిలో బంధించారు. డబ్బులు, నగలు దోచుకున్నారు. ఎవరికైనా చెబితే చంపేస్తామంటూ బెదిరించారు. బాధితుడు తప్పించుకొని వచ్చి పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను వేధిస్తున్న యువకుడికి ఆరు రోజుల జైలు

నిర్భయంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి: డీసీపీ కవిత

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): వివాహమైన ఓ వ్యక్తి తెలిసిన మహిళ వెంట పడుతూ, ఆమెను వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. అతడిని కోర్టులో హాజరుపర్చగా.. ఆరు రోజుల జైలు శిక్ష విధిస్తూ నాంపల్లి పదకొండో స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెల్లడించిందని హైదరాబాద్ మహిళా భద్రత డీసీపీ కవిత తెలిపారు. డీసీపీ కథనం ప్రకారం.. బాధితురాలికి తెలిసిన వారి ద్వారా కొన్ని రోజుల కిందట ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ పరిచయంతో స్నేహంగా మారి, అప్పుడప్పుడు మాట్లాడుకుంటున్నారు. ఇంతలోనే ఆ వ్యక్తికి వివాహమై, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారనే విషయం బాధితురాలికి తెలిసింది. దీంతో అతడితో మాట్లాడటం మానేసింది. అయితే, బాధితురాలు తనతో సరిగా మాట్లాడటం లేదంటూ అతడు బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టాడు. రోజు రోజుకు అతడి వేధింపులు పెరిగి, పరిస్థితి చేయి దాటడంతో బాధితురాలు షీ టీమ్స్‌ను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం అతడికి ఆరు రోజుల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పిందని డీసీపీ వివరించారు. అలాగే, మహిళలను వేధిస్తూ.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఓ వ్యక్తి కూడా న్యాయస్థానం మూడు రోజుల జైలు శిక్ష, రూ. 200 జరిమానా విధించిందని డీసీపీ తెలిపారు. ప్రతి మహిళకు షీ టీమ్స్ అండగా ఉంటాయని ఈ సందర్భంగా డీసీపీ కవిత తెలిపారు. నిర్భయంగా బాధితులు షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

కుటుంబ కలహాలతో..

శ్రీనివాస్(ఫైల్)

జీడిమెట్ల, ఏప్రిల్ 17: కుటుంబ కలహాలతో ఓ ఎస్పీఓ పోలీస్ డ్రైవర్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్‌లో ఉండే గుంటి శ్రీనివాస్ (33) ఆర్మీలో పని చేసి నాలుగేండ్ల కింద రిటైర్డ్ అయ్యారు. అనంతరం సైబరాబాద్ కమిషనరేట్‌లో ఎస్పీఓ విభాగంలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శ్రీనివాస్‌కు భార్య భార్గవి, ఇద్దరు పిల్లలున్నారు. ఈనెల 16న రాత్రి శ్రీనివాస్ భార్య భార్గవితో గొడవపడ్డాడు. బుధవారం తెల్లవారుజామున భార్య, పిల్లలను బెడ్‌రూంలోకి పంపించి గడియ పెట్టాడు. బయట గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య భార్గవి తలుపులు తీయాలని ఎంత పిలిచినా తీయలేదు. దీంతో కిటికీలోంచి చూడగా శ్రీనివాస్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. భార్గవి పక్కంటి వారికి ఫోన్ చేయగా..వారు వచ్చి తలుపులు తీయగా శ్రీనివాస్ అప్పటికే మృతి చెంది ఉన్నాడు. భార్య భార్గవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

పల్లవి(ఫైల్)

దుండిగల్, ఏప్రిల్ 17: కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటేశం కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట, శ్రీనివాస్‌నగర్‌కు చెందిన రాచకొండ రమ కూతురు పల్లవి(22)కి ఉప్పల్‌కు చెందిన అమర్‌సాయి అనే వ్యక్తితో మూడేండ్ల కింద వివాహం జరిగింది. పెండ్లి సమయంలో వరుడికి రూ.5లక్షలు కట్నం ఇస్తానని ఒప్పుకోగా.. రమ ఆర్థిక ఇబ్బందులతో రూ.4లక్షలు మాత్రమే ఇచ్చింది. కొద్ది రోజులపాటు కాపురం సవ్యంగా సాగగా.. ఒప్పుకున్న మిగతా రూ.లక్ష కట్నం డబ్బులు ఇవ్వాలంటూ భార్య పల్లవిని అమర్‌సాయి కొట్టేవాడు.ఈ నేపథ్యంలో వేధింపులు భరించలేని పల్లవి మంగళవారం అర్ధరాత్రి గదిలో ఉరేసుకుని బలవన్మరణం చెందింది. కేవలం కట్నం కోసం వేధించడం వల్లే పల్లవి బలవన్మరణం చెందిందని మృతురాలి తల్లి రమ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అమర్‌సాయిపై వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నాడు.

డ్రగ్స్ పట్టివేత.. ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): విద్యార్థులే లక్ష్యంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.4.2లక్షల విలువజేసే 28 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... రాజమండ్రికి చెందిన కాటూరి సూర్యకుమార్, గుత్తుల శ్యామ్‌బాబు స్నేహితులు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన వీరిద్దరూ వ్యసనాలకు అలవాటు పడి, మత్తుపదార్థాలు విక్రయించి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో సూర్యకుమార్ బెంగళూరు లోని తన స్నేహితుడైన అభి ద్వారా నైజీరియా దేశానికి చెందిన గాడ్ ఆఫ్ సోల్‌మాన్‌ను పరిచయం చేసుకున్నాడు. అతడి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేయడం మొదలు పెట్టాడు. అక్కడ కొనుగోలు చేసిన డ్రగ్స్‌లో కొంత తాను సేవించి, మిగిలిన మత్తు పదార్థాలను దగ్గరి స్నేహితులు, రాజమండ్రి ప్రాంతంలో విద్యార్థులకు సరఫరా చేయడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో గతేడాది డ్రగ్స్ సరఫరా చేస్తూ.. చందానగర్ పోలీసులకు పట్టుబడి, 3 నెలల జైలు శిక్ష కూడా అనుభవించాడు. జైలు నుంచి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తన మార్చుకోని సూర్యకుమార్.. ఇటీవల బెంగళూరుకు వెళ్లి, అక్కడ నైజీరియన్ గాడ్ ఆఫ్ సోల్‌మాన్ వద్ద నుంచి 30 గ్రాముల ఎండీఎంఏ కొనుగోలు చేసి, నగరానికి తీసుకువచ్చాడు. అందులో రెండు గ్రాములను తన స్నేహితుడైన శ్యాంబాబుతో కలిసి సేవించాడు. మిగిలిన 28 గ్రాముల డ్రగ్స్‌ను విద్యార్థులు, ఇతరులకు ఒక గ్రాముకు రూ.15 వేల చొప్పున విక్రయించేందుకు యత్నించగా.. సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు బుధవారం మాదాపూర్‌లోని చందానాయక్ తండా, రాజా రెసిడెన్సీ సమీపంలో ఇరువురిని అదుపులోకి తీసుకుని, విచారించి అరెస్టు చేశారు.

శోభాయాత్రలో చేతివాటం

అబిడ్స్, ఏప్రిల్ 17: శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మంగళ్‌హాట్ పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీరామ నవమిని పురస్కరించుకుని నిర్వహించిన శోభాయాత్రలో దొంగలు చేతివాటం చూపించి పలువురు సెల్‌ఫోన్లు, బంగారు ఆభరణాలను కొట్టేశారు. ఈ యాత్రలో రాజాసింగ్ సహా పలువురు నృత్యాలు చేశారు. ప్రజల దృష్టంతా నృత్యాలపైనే ఉంది. ఈ సమయాన్ని అవకాశంగా తీసుకున్న దొంగలు.. బంగారు నగలు, సెల్‌ఫోన్లు కొట్టేశారని పేర్కొంటూ బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు పదిహేనుకు పైగా సెల్‌ఫోన్లు, 18 తులాల బంగారు నగలు పోయినట్టు పోలీసులకు ఫిర్యాదులందాయి. ఇదిలా ఉండగా.. ఓ దొంగను పట్టుకున్నట్లు తెలిసింది.

ఇప్పటివరకు రూ.14.31 కోట్లు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 14.31 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ. రెండు కోట్ల 13 వేల విలువజేసే ఇతర వస్తువులు, 20,441.89 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 185 మందిపై కేసులు నమోదు చేసి, 181 మందిని అరెస్టు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 388 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించామన్నారు. 251 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 2,842 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్ రాస్ తెలిపారు. ఎంసీసీ ఉల్లంఘనలపై 5 ఫిర్యాదులు రాగా, ఐదింటిపై చర్యలు తీసుకున్నామన్నారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.28.28 లక్షల నగదు, రూ.4.72లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

సైబరాబాద్‌లో మద్యం పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పరిధిలోని 17 ప్రాంతాల్లో ఎస్ఓటీ బృందాలు దాడులు జరిపి.. రూ.1.93 లక్షల విలువజేసే అక్రమ మద్యం పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం, బుధవారం నిర్వహించిన తనిఖీల్లో ఆర్‌సీపురం, చందానగర్, కొల్లూరు, అత్తాపూర్, మోకిల, పేట్‌బషీరాబాద్, అల్వాల్, సూరారం, జీడిమెట్ల, సనత్‌నగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్ల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రూ.1.93 లక్షల విలువ చేసే మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 17 మందిని అదుపులోకి తీసుకుని, సంబంధిత పోలీసులకు అప్పగించారు.

చంపాపేట రోడ్డుపై లారీ బీభత్సం

మాదన్నపేట, ఏప్రిల్ 17 : చంపాపేట ప్రధాన రోడ్డుపై లారీ బీభత్సం సృష్టించింది. ఐఎస్ సదన్ ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం.. ఈది బజార్‌కు చెందిన మాజీద్ తన ద్విచక్ర వాహనంపై చంపాపేటలోని లక్ష్మీ గార్డెన్‌కు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టింది. మాజీద్ కింద పడిపోయాడు. అంతకుముందు కూడా లారీ వేగంగా దూసుకెళ్తూ కారును ఢీకొట్టింది. పోలీసులు లారీని సీజ్ చేసి, డ్రైవర్‌ను అరెస్టు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్రా: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: చార్‌ధామ్ యాత్ర 26 మే, దోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ +